ఆర్టీసీ 'సహకార సంఘం' దివాలా!

- ఉద్యోగులు, కార్మికులకు అప్పలభారం
- పాడుపు నిధులు వాడుకున్న యాజమాన్యం
- లోన్లూ మంజూరుకాక ప్రైవేటు అప్పలపాలు
- కార్మికులు తీవ్ర ఆగ్రహం.. కోర్టును ఆశ్రయించే యోచన

హైదరాబాద్, జనవరి 2 (నమస్తేతెలంగాణ): జాతీయస్థాయిలో ఒకనాడు ఉత్తమ గుర్తింపు పొందిన ఆర్టీసీ సహకార పరపతి సంఘం (సీసీఎస్).. నేడు దివాలా దశకు చేరుకున్నది. కార్మికుల జీతం నుంచి సమకూర్చిన సొమ్ము నుంచి వారి అవసరాల కోసం అప్పులుగా ఇస్తూ ఆదుకున్న సంఘం నేడు తిరోగమనంలో పయనిస్తున్నది. దీంతో సంస్థలోని ఉద్యోగుల జీవితాలు అగమ్యగోచరంగా మారాయి. పిల్లల చదువుల కోసం కొందరు, పెళ్లిళ్ల కోసం మరికొందరు, అనారోగ్య సమస్యలతో ఇంకొందరు, ఇతర కుటుంబ అవసరాల కోసం మరెందరో లోన్ కోసం సీసీఎస్‌లో దరఖాస్తు చేసుకుంటే నిధులు లేవని తేల్చి చెప్తున్నారు. సిబిల్ స్కోర్ సరిగా లేదన్న కారణంతో బ్యాంకులు రుణాలను నిరాకరిస్తున్నాయి. దీంతో తప్పని పరిస్థితుల్లో ప్రైవేటు ఫైనాన్షియర్ల వద్ద అధిక వడ్డీలకు ఆర్టీసీ ఉద్యోగుల, కార్మికులు అప్పులు చేస్తున్నారు. వచ్చే జీతంలో ఇంటి ఖర్చులుపోగా మిగతా సొమ్ము వడ్డీలకే సరిపోవడం లేదని, కుటుంబాలు ఆగమవుతున్నాయని ఉద్యోగులు, కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారులు రూ.లక్షకు నెలకు రూ.4 వేల నుంచి రూ.6 వేల వరకు వసూలు చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. తాము ప్రతినెలా జీతంలో 7 శాతం కోత పెట్టుకొని నిధిని సమకూర్చుకుంటే.. తమకే రుణాలు అందక ఇలా అప్పుల బారిన పడటం దారుణమని వాపోతున్నారు. ప్రభుత్వం నుంచి బకాయిలు వచ్చే వరకు లోన్ దొరికే పరిస్థితి లేదని, తొలుత రిటైర్మెంట్ కేసులను పరిష్కరించాకే లోన్ చెల్లింపులు ఉంటాయని సమాధానం ఇస్తున్నారు. దీంతో అప్పటిదాకా ఎదురుచూసే పరిస్థితి లేక, వెంటనే అప్పు పుట్టక ప్రైవేటు అప్పులు తెచ్చుకోవాల్సి వస్తున్నదని వాపోతున్నారు.

పరపతి సంఘం నిధి విధి ఇదే!

ఆర్టీసీలోని సహకార పరపతి సంఘానికి ఆర్టీసీ ఉద్యోగుల జీతాల్లో ప్రతినెలా 7 శాతం మొత్తం జమ చేయడం ద్వారా నిధి ఏర్పడుతుంది. అందులోంచే ఉద్యోగులకు తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తారు. దాదాపు రూ.3 వేల కోట్ల నిధితో వేల సంఖ్యలో ఉద్యోగులకు రుణాలు ఇస్తూ, కార్మికులను ఆదుకునే సంస్థగా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌తోపాటు పలు పురస్కారాలను దక్కించుకున్నది. కానీ ఆర్టీసీ కొన్నేండ్లుగా ఈ నిధిని సొంతానికి వాడేసుకుని ఖాళీ చేసింది. ప్రస్తుతం వడ్డీతో కలిపి రూ.900 కోట్లకు పైగా సీసీఎస్‌కు ఆర్టీసీ చెల్లించాల్సి ఉన్నది.

రుణాల కోసం 7 వేల మంది ఎదురుచూపు

సీసీఎస్‌లో నిధులు లేక ఆర్టీసీ ఉద్యోగులకు లోన్లు అందని పరిస్థితి నెలకొన్నది. దీంతో సీసీఎస్ గతంలో హైకోర్టును ఆశ్రయించగా, బకాయిలు చెల్లించాలని ఆర్టీసీని కోర్టు ఆదేశించింది. ఈ మేరకు గత జూన్‌లో సీసీఎస్‌కు రూ.200 కోట్లు అందాయి. మరో రూ.150 కోట్లు బ్యాంకు నుంచి రుణం తెచ్చింది. ఈ మొత్తం నుంచి ఉద్యోగులకు ఉద్యోగులకు లోన్లు ఇచ్చింది. జూన్ వరకు పేరుకుపోయిన దరఖాస్తులకు ఊరట లభించింది. ఆ తర్వాత బకాయిల చెల్లింపు లేక లోన్ దరఖాస్తులు పేరుకుపోయాయి. ప్రస్తుతం 7 వేల మంది రుణాల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఆర్టీసీలో 40 వేల మంది ఉద్యోగులుంటే.. అందులో దాదాపు సగం మంది వరకు వివిధ అవసరాల కోసం సీసీఎస్ రుణాలపై ఆధారపడుతుంటారు.

కోర్టును ఆశ్రయించే యోచన

ఉద్యోగుల ఒత్తిడిని భరించలేక బకాయిలు చెల్లించాలంటూ కొన్ని రోజులుగా సీసీఎస్ యంత్రాంగం ఆర్టీసీపై ఒత్తిడి పెంచుతున్నది. కనీసం బ్యాంకు నుంచి పొందేందుకు పూచీకత్తు అయినా ఇవ్వాలని కోరుతున్నది. కానీ, ఆర్టీసీ యాజమన్యం నుంచి సానుకూలత రావడం లేదు. సీసీఎస్ బకాయిలు చెల్లించాలని ఇప్పటికే హైకోర్టు ఆదేశించి ఉన్నందున.. మళ్లీ తలుపుతట్టి, కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేయాలని సీసీఎస్ యంత్రాంగం భావిస్తున్నట్టు తెలిసింది.

ఎఫ్‌టీఎల్‌ల నిర్ధారణ ఏ దశలో ఉంది?

- ఎన్ని నిర్ధారించారు, ఇంకా ఎన్ని నిర్ధారించాలి
- నివేదిక ఇవ్వాలని సర్కారుకు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, జనవరి 2 (నమస్తే తెలంగాణ): హెచ్‌ఎండీఏ పరిధిలోని చెరువుల ఎఫ్‌టీఎల్‌లను గుర్తించాలని, ఆ మేరకు నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత ప్రక్రియ ఏ దశలో ఉన్నదో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. హెచ్‌ఎండీఏ పరిధిలోని రామమ్మకుంటలో ఎఫ్‌టీఎల్ పరిధిలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ నిర్మాణాలు చేపట్టిందనే వ్యాజ్యంలో ఈ ఆదేశాలు జారీచేసింది. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టడంపై దాఖలైన పిల్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ శ్రీనివాస్‌రావుతో కూడిన ద్విసభ్య ధర్మాసనం గురువారం మళ్లీ విచారణ చేపట్టింది. అన్ని చెరువుల బఫర్ జోన్లు, ఎఫ్‌టీఎల్‌కు చెందిన అన్ని అంశాలపై సుమోటోగా విచారణ చేపడతామని ధర్మాసనం ప్రకటించింది. ఈ నేపథ్యంలో హెచ్‌ఎండీఏ పరిధిలోని చెరువుల్లో ఎన్నింటికి ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేశారో, ఎన్నింటికి చేయాలో, నిర్ధారణ చేసేందుకు జారీచేసిన నోటిఫికేషన్ అమలు ప్రక్రియ ఏ దశలో ఉందో చెప్పాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది పీ శ్రీధర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ హెచ్‌ఎండీఏ పరిధిలో 3,342 చెరువులున్నాయని, వాటిలో 2,793 చెరువులకు ఎఫ్‌టీఎల్ గుర్తింపునకు ప్రాథమిక నోటిఫికేషన్ వెలువరించామని చెప్పారు. 708 చెరువులకు ఎఫ్‌టీఎల్ గుర్తిస్తూ తుది నోటిఫికేషన్ వెలువరించినట్టు వివరించారు. ఈ మేరకు హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశాక మరో 57 చెరువులకు తుది నోటిఫికేషన్ జారీ చేసినట్టు చెప్పారు. మిగిలిన చెరువులకు ఎఫ్‌టీఎల్ నోటిఫికేషన్ జారీకి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. వివరాల నివేదనకు గడువు కావాలని కోరారు. ఇందుకు అనుమతిచ్చిన హైకోర్టు, తదుపరి విచారణను ఫిబ్రవరి 4వ తేదీకి వాయిదా వేసింది.

- శివలింగంపై పాము.. వీడియో వైరల్

నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం మల్లాపూర్ శివాలయం గర్భగుడిలోకి గురువారం పాము వచ్చింది. శివలింగంపై తిరుగుతున్న దృశ్యాలను అక్కడున్న భక్తులు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. - లక్ష్మణచాంద

రూల్స్ ఉల్లంఘించిన ఆఫీసర్లపై చర్యలు తీసుకోండి

- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, జనవరి 2 (నమస్తే తెలంగాణ): నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం ఖుదాబక్షపల్లిలో శివన్నగూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణ భూసేకరణకు నిబంధనలు పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. అధికారులపై తీసుకున్న చర్యలపై అఫిడవిట్ దాఖలు చేయాలని జస్టిస్ టీ వినోద్‌కుమార్ ఆదేశించారు. ఈ ప్రక్రియలో అధికారులు చేతివాటం ప్రదర్శించారని, ప్రాజెక్టు కోసం సేకరించిన తన భూమికి పరిహారం చెల్లించాలని కోరుతూ అదే గ్రామానికి చెందిన రాళ్ల శ్రీనివాసాచారి పిటిషన్ వేశారు. నోటిఫికేషన్ జారీ తర్వాత ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న పిటిషనర్ భూమిలో గ్రామపంచాయతీ, మండల అధికారుల అనుమతితో నిర్మాణాన్ని చేపట్టారని ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. నోటిఫికేషన్ అమల్లో ఉండగానే అధికారులు నిర్మాణానికి ఎలా అనుమతి ఇస్తారని హైకోర్టు ప్రశ్నించింది. నిబంధనలు పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. పిటిషనర్ భూమి కోర్టు వివాదంలో ఉండగా నిర్మాణాలకు ఎలా అనుమతిస్తారని ఆగ్రహం వ్యక్తంచేసింది. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది.

టెట్ పరీక్షలు ప్రారంభం

- తొలిరోజు 73 శాతం హాజరు.. 20 వరకు కొనసాగనున్న పరీక్షలు

హైదరాబాద్, జనవరి 2 (నమస్తే తెలంగాణ) : ఉపాధ్యాయ ఉద్యోగార్థులకు నిర్వహించే టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్న ఈ పరీక్షలకు తొలిరోజు 73 శాతం అభ్యర్థులు హాజరైనట్టు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డి తెలిపారు. ఉదయం 49 సెంటర్లలో పరీక్ష నిర్వహించగా 12,815 అభ్యర్థులకు 9,259(72.25 శాతం) మంది హాజరవగా, 3,556 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 52 సెంటర్లలో నిర్వహించగా 12,734 మందికి 9,637(75.68 శాతం) హాజరుకాగా, 3,097 మంది గైర్హాజరైనట్టు వెల్లడించారు. ఈ నెల 20 వరకు రోజుకు రెండు సెషన్ల చొప్పున పరీక్షలు జరుగనున్నాయి.

గోవాలో ఏపీ యువకుడి దారుణహత్య

- హోటల్ సిబ్బంది దాడిలో దుర్మరణం

హైదరాబాద్, జనవరి 2 (నమస్తే తెలంగాణ): కొత్త సంవత్సర వేడుకలకు గోవాకు వెళ్లిన ఓ యువకుడు దారుణహత్యకు గురయ్యాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తాడేపల్లిగూడెంకు చెందిన ఎనిమిది మంది స్నేహితులు డిసెంబర్ 29న గోవాకు వెళ్లారు. కలంగుటే బీచ్‌లోని మెరీనాషాక్ దగ్గర 31న అర్ధరాత్రి ఫుడ్ ఆర్డర్ విషయంలో యువకులకు, హోటల్ సిబ్బందికి మధ్య వాగ్వాదం జరిగింది. హోటల్ సిబ్బంది కర్రలతో దాడి చేయడంతో ఏపీకి చెందిన రవితేజ తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్టు నార్త్ గోవా ఎస్పీ అక్షత్ కౌశల్ తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి హోటల్ యజమాని నేపాల్‌కు చెందిన అగ్నెల్ సిల్వేరా, అతని కుమారుడు షుబర్ట్ సిల్వేరియా, సిబ్బంది అనిల్ బిస్తా, సమల్ సునార్లను అరెస్టు చేశారు. రవితేజ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి ప్రత్యేక విమానంలో తాడేపల్లిగూడెంకు తరలించారు.

'నేరెళ్ల' దాడి కేసు నివేదికివ్వండి

- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, జనవరి 2, నమస్తే తెలంగాణ: సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో 2017లో దళితులపై జరిగిన దాడికి సంబంధించి పోలీసులపై నమోదుచేసిన కేసు పురోగతి ఏదశలో ఉన్నదో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. నెల రోజుల్లోగా ఇవ్వాలని గడువు విధిస్తున్నట్టు పేర్కొన్నది. బాధితులకు పరిహారం ఇచ్చారో లేదో, పోలీసులపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారో లేదో చెప్పాలని ఆదేశించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాస్‌రావు ధర్మాసనం గురువారం ఈ ఉత్తర్వులను జారీచేసింది. కేసు విచారణను ఈ నెల 20కి వాయిదా వేసింది. కేసు వివరాలు తెలుసుకోకుండానే కోర్టు హాలుకు వచ్చి వాయిదా కోరడం సబబు కాదని ప్రభుత్వ న్యాయవాదిని ఉద్దేశించి వ్యాఖ్యానించింది.

ఏపీలో మరోసారి భూప్రకంపనలు

హైదరాబాద్, జనవరి 2 (నమస్తే తెలంగాణ): ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాలో మరోసారి భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. రేపాయి, ముండ్లమూరు మండలంలోని గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం సెకన్లపాటు భూమి కంపించింది. దీంతో భయాందోళనకు గురైన స్థానికులు ఇండ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. గత నెల 21, 22 తేదీల్లో ముండ్లమూరు మండలంలోని శింగన్నపాలెం, వేంపాటు, పెద్దఉల్లగల్లు, పసుపుగల్లు గ్రామాల్లో భూమి కంపించిన విషయం తెలిసిందే. గురువారం కూడా ఇదే మండలంలోని పలు గ్రామాల్లో భూ ప్రకంపనలు గ్రామస్థులను ఆందోళనకు గురిచేశాయి.

MYTHRI THEATRES
విమల్ 70 ఎంఎం ఎ/సి – బాలానగర్
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond
దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ | జగదాంబ - ఘట్‌కేసర్

SVC శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్	సాయిరామ్ - మల్కాజ్‌గిరి	విజేత ఎ/సి - బోరబండ	ఆరాధన ఎ/సి - తార్నాక
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్	అలంకార్ - లంగర్‌హౌస్	రామకృష్ణ 35 ఎ/సి - అబిడ్స్	సెవెన్‌హెవన్ - ఖైరతాబాద్
శాంతి 70 - నారాయణగూడ	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	BR హైటెక్ - మాదాపూర్	స్వప్న 35 - కాటేదాన్
భ్రమరాంబ/మల్లికార్జున కాంప్లెక్స్ - కూకట్‌పల్లి	సంపూర్ణ - వనస్థలిపురం	VLS శ్రీదేవి - చిలకలగూడ	సాయిపూజ - సూరారం
అర్జున్ ఎ/సి - కూకట్‌పల్లి	రంగ ఎ/సి - జీడిమెట్ల	శ్రీరమణ 35 - అంబర్‌పేట్	గణేష్ ఎ/సి - శంషాబాద్
తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్	నర్తకి ఎ/సి - అల్వాల్	జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం	శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
SVC శివశక్తి ఎ/సి - కాప్రా	SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం	ముకుంద్ ఎ/సి - మేడ్చల్	సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ	సాయిరంగ - మియాపూర్	తారకరామ ఎ/సి - కాచిగూడ	లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్

PVR ఆర్.కె - బంజారాహిల్స్	PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి	మిరజ్ సినిమాస్ - చందానగర్	ఎఎంఆర్ - మౌలాలి	ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR PRISM మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	మూవీటైమ్ ప్లాటినమ్ - అమీర్‌పేట్	ఏషియన్‌రాధిక - కాప్రా
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	INOX ఐనాక్స్ - బంజారాహిల్స్	లక్ష్మీనరసింహా - మియాపూర్	మూవీటైమ్ ప్లైమాల్ - సనత్‌నగర్	పివిఆర్ సినిమాస్ - కొంపల్లి
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి	INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ	లూలూ మాల్ - కూకట్‌పల్లి	మూవీటైమ్ యస్ఎల్‌టి - గచ్చిబౌలి	విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
PVR గలేరియా - పంజాగుట్ట	INOX ఎం.పి.మాల్ - కాచిగూడ	CCPL - మల్కాజ్‌గిరి	ఏషియన్ పివిఆర్ స్క్వేర్ - ఉప్పల్	పివిఆర్ మార్ట్ - ఆర్.సి.పురం
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	INOX పత్వనెక్సిస్ మాల్ - కవాడిగూడ	డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్	ఎంజె.ఆర్ - నారపల్లి	టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ - మూసారంబాగ్	INOX అశోక ఎ/సి - వై.జంక్షన్	మంత్రామాల్ - అత్తాపూర్	ఎఎఎ - అమీర్‌పేట్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR ప్రెస్టేవ్ ప్లైమ్ - గచ్చిబౌలి	మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్	సుధ ఎ/సి - శాలిబండ	ఎఎంబి - గచ్చిబౌలి	జెపి ఎ/సి - చందానగర్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ	మిరజ్ సినిమాస్ - ఐదిపిఎల్	టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి	జిపిఆర్ - కూకట్‌పల్లి	
		ఎఎంఆర్ - మౌలాలి		

జెమిని ఎ/సి - వరంగల్	లలిత 70 ఎ/సి - ఇల్లందు	ఏషియన్ నటరాజ్ - సిరిసిల్ల	వెంకటేశ్వర - దేవరకొండ	పటరాజ్ ఎ/సి - ఆదిలాబాద్
పివిఆర్ యస్2 - వరంగల్	బాలాజీ ఎ/సి - సత్తుపల్లి	శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్	తిరుమల ఎ/సి - సూర్యాపేట్	SVC జెమిని - మంచిర్యాల
రామ్/లక్ష్మణ్ కాంప్లెక్స్ - వరంగల్	మమత ఎ/సి - కరీంనగర్	శ్రీనివాస - వనపర్తి	వెంకటేశ్వర - మిర్యాలగూడ	వెంకటేశ్వర - మంచిర్యాల
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ	SVC ప్రతిమా - కరీంనగర్	పొర్ణశారథి - కల్వకుర్తి	విట్రోప్ ఎ/సి - మిర్యాలగూడ	కమల ఎ/సి - బైంసా
అశోక ఎ/సి - హన్మకొండ	శ్రీనివాస ఎ/సి - కరీంనగర్	మనోహర్ - నారాయణపేట్	సుజన ఎ/సి - చిట్యాల్	శ్రీనివాస - మంచిర్యాల
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్	ఏషియన్ థ్యారెట్ - కరీంనగర్	SVC వెంకటేశ్వర - గద్వాల	రామకృష్ణ ఎ/సి - నకిరేకల్	తిరుమల ఎ/సి - నిర్మల్
భవాని ఎ/సి- కాజీపేట్	శ్రీనివాస - గోదావరిఖని	పరమేశ్వర - షాద్‌నగర్	సాయిబాబా - హుజూర్‌నగర్	లక్ష్మి ఎ/సి - కానాపూర్
కాకతీయ ఎ/సి - పరకాల	లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి	SVC పటరాజ్ - నల్గొండ	SVC దేవి - నిజామాబాద్	మహానంద - లక్ష్మెట్టిపేట్
SVC సూర్య - మహబూబాబాద్	పీతారామ - మణుగూర్	శ్రీదేవి ఎ/సి - కొత్తకోట	పివిఆర్ వేణు - నిజామాబాద్	వెంకటరామ - సిరిపూర్‌కాగజ్‌నగర్
SVC కృష్ణ ఎ/సి - జనగాం	అన్నపూర్ణ - హుజూరాబాద్	శ్రీరమణ - నాగర్‌కర్నూల్	ఉషాప్రసాద్ - నిజామాబాద్	మహేశ్వరి - కొత్తగూడెం
ఏషియన్ సాయిరామ్ - ఖమ్మం	అన్నపూర్ణ ఎ/సి - జమ్మికుంట	శివసాయి ఎ/సి - ఐజా	వి.శాంతి ఎ/సి - కామారెడ్డి	రామకృష్ణ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటేశ్వర ఎ/సి - పాల్వంచ	పంచిత 70 ఎ/సి - పెద్దపల్లి	రంగ 70 ఎ/సి - కొదాడ	అలంకార్ ఎ/సి - సూర్యాపేట్	సాయిదత్త ఎ/సి - మెదక్
శాంతి ఎ/సి - మధిర	VLS శ్రీరామ - జగిత్యాల	శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్	పివిఆర్ జెఆర్ - ఆర్మూర్	MYTHRI MOVIE DISTRIBUTORS LLP
లక్ష్మి 70 ఎ/సి - కల్లూరు				



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.40,2.20,6.00,9.45
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
MYTHRI THEATRES **రాజధాని** 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.40,6.20,10.00

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం	శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి	పెన్‌హెవన్ ఎ/సి - ఖైరతాబాద్	సర్తకి 70 ఎ/సి - అల్వాల్
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్	తారకరామ - కాచిగూడ	సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
SVC శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్	ప్రశాంత్ 70 - సికింద్రాబాద్	భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల	ASIAN షా కాంప్లెక్స్ - చింతల్
SVC శివశక్తి ఎ/సి - కాప్రా	విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి	వైజయంతి ఎ/సి - నాచారం	లక్ష్మీకళ - మూసాపేట్
SVC గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ	మల్లికార్జున - కూకట్‌పల్లి	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
శ్రీరాములు - మూసాపేట్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్	ఏషియన్ ముకుంద్ - మేడ్చల్

వరంగల్ జిల్లా

రాధిక ఎ/సి - వరంగల్	పత్యభాస్కర్ - మణుగూర్	పటరాజ్ ఎ/సి - హుజూరాబాద్	MYTHRI మనోహర్ - నారాయణపేట్
రామ్ 70 ఎ/సి - వరంగల్	సాయిబాలాజీ - సత్తుపల్లి	విమల్ 70 ఎ/సి - సిరిసిల్ల	SVC రామకృష్ణ - షాద్‌నగర్
పివిఆర్‌యస్2 - వరంగల్	బాలాజీ ఎ/సి - దుమ్ముపేట్	మురళీ డీలక్స్ - జమ్మికుంట	SVC వెంకటేశ్వర - గద్వాల్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ	లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర	పంచిత ఎ/సి - పెద్దపల్లి	పరమేశ్వరి ఎ/సి - కొత్తకోట
అమృత ఎ/సి - హన్మకొండ	లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట్	శివరామకృష్ణ - వేములవాడ	శ్రీమాధవ్ ఎ/సి - ఐజ
MYTHRI లక్ష్మి - మహబూబాబాద్	వెంకట్రామ ఎ/సి - తాళ్లాడ	లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల	రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
SVC దేవి ఎ/సి - జనగాం	సాయిబాలాజీ - నేలకొండపల్లి	**నిజామాబాద్ జిల్లా**	సాయిరాం ఎ/సి- అచ్చంపేట్
జయ డీలక్స్ - పరకాల	శ్రీదుర్గ ఎ/సి - బోనకల్	SVC విజయ - నిజామాబాద్	**నల్గొండ జిల్లా**
శాంతి 70 ఎ/సి - మర్రిపెడ	**కరీంనగర్ జిల్లా**	ఉషాప్రసాద్ ఎ/సి - నిజామాబాద్	MYTHRI వెంకటేశ్వర - నల్గొండ
బాలాజీ ఎ/సి - ములుగు	MYTHRI వెంకటేశ్వర - కరీంనగర్	పివిఆర్ వేణు - నిజామాబాద్	ఏషియన్ రాఘవ - మిర్యాలగూడ
సూర్యకళామందిర్ - నెక్కొండ	SVC ప్రతిమా - కరీంనగర్	పివిఆర్ జెఆర్ ఎ/సి - ఆర్మూర్	ఏషియన్ శ్రీనివాస - కోదాడ
ఖమ్మం జిల్లా	ముక్తా2శ్రీనివాస - కరీంనగర్	ప్రియ 70 ఎ/సి - కామారెడ్డి	నమ్మ ఎ/సి - సూర్యాపేట్
MYTHRI కెపియస్(అభిత్) - ఖమ్మం	ప్యారడైజ్ సినిమాస్ - కరీంనగర్	మహేశ్వరి - బాన్సువాడ	ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
శ్రీతిరుమల ఎ/సి - ఖమ్మం	MYTHRI రాజేష్ - గోదావరిఖని	వెంకటేశ్వర ఎ/సి - బోధన్	వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్
SVC పూర్ణ ఎ/సి - కొత్తగూడెం	శ్రీరామ ఎ/సి - సుల్తానాబాద్	**మహబూబ్‌నగర్ జిల్లా**	వసుంధర ఎ/సి - భువనగిరి
ఉదయ్ భాస్కర్ - భద్రాచలం	యస్ఆర్ సినిమాని - మంథాని	ఎవిడి ఎ/సి - మహబూబ్‌నగర్	శ్రీనివాస ఎ/సి - హుజూర్‌నగర్
కళాంజలి ఎ/సి - ఇల్లందు	శ్రీనివాస ఎ/సి - జగిత్యాల	MYTHRI శ్రీనివాస - వనపర్తి	వెంకటేశ్వర ఎ/సి - వలిగొండ
శాంతి ఎ/సి - పాల్వంచ	సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి	అశోక ఎ/సి - కల్వకుర్తి	

ఆదిలాబాద్ జిల్లా

మహేశ్వరి ఎ/సి - ఆదిలాబాద్	
వెంకటేశ్వర - మంచిర్యాల	
SVC జెమిని - మంచిర్యాల	
నారాయణ ఎ/సి - నిర్మల్	
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి	
వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్	
మెదక్ జిల్లా	
పినీమ్యాక్స్ 70 ఎ/సి - మెదక్	
రుక్మిణి 70 ఎ/సి - సంగారెడ్డి	
ఏషియన్ బాలాజీ - సిద్దిపేట్	
మోహన్ ఎ/సి - జహీరాబాద్	
జ్యోతి ఎ/సి - సదాశివపేట్	
రంగారెడ్డి జిల్లా	
SVC తిరుమల - తాండూర్	
పినీమ్యాక్స్ - వికారాబాద్	
వెంకటేశ్వర ఎ/సి - చెవేళ్ళ	

హిందీ వెర్షన్ (సింగిల్ స్క్రీన్స్)

రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ | **మెట్రో** 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర

తెలుగు & హిందీ వెర్షన్ (మల్టీప్లెక్స్)

PVR ఆర్.కె - బంజారాహిల్స్	PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి	మిరజ్ సినిమాస్ - చందానగర్	ఎఎంఆర్ - మౌలాలి	ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR PRISM మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	మూవీటైమ్ ప్లాటినమ్ - అమీర్‌పేట్	ఏషియన్‌రాధిక - కాప్రా
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	INOX ఐనాక్స్ - బంజారాహిల్స్	లక్ష్మీనరసింహా - మియాపూర్	మూవీటైమ్ ప్లైమాల్ -